సాక్షి అనకాపల్లి

సోమవారం, 9, జనవరి, 2023



రసవత్తరంగా బాస్కెట్‌బాల్

అనకాపల్లిలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఆదివారం పలు జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. 8లో



భళా బాలకా..

గుడిలోవ విజ్ఞాన విహార్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల ప్రదర్శనలు సైనిక విన్యాసాలను తలపించాయి. 8లో



ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

విశాఖ ఆర్గానిక్ మేళాకు విశేష స్పందన లభించింది. మూడో రోజు ఆదివారం భారీగా సందర్శకులు వచ్చారు. 120 స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించారు. 8లో

న్యూస్‌రీల్

సంక్రాంతి తరువాత గ్రామాల్లో ఫైబర్‌నెట్ కొత్త కనెక్షన్లు



మార్కెట్ యార్డులో ఫైబర్‌నెట్ సర్వర్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ గౌతమ్‌రెడ్డి

అనకాపల్లి టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులకు సంక్రాంతి తరువాత దశల వారీగా కొత్త కనెక్షన్లు అందించనున్నట్టు ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి చెప్పారు. ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డు ఆవరణలో గల ఫైబర్‌నెట్ సర్వర్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అతి తక్కువ ధరలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇంటర్‌నెట్ సౌకర్యంతోపాటు టీవీ ప్రసారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఫైబర్‌నెట్ కొత్త బాక్సులను వినియోగదారులకు ఉచితంగా అందజేస్తామన్నారు. జిల్లా ఫైబర్‌నెట్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌రెడ్డి, ఆపరేటర్లు శ్రీనివాస్, నూకేష్, రమేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

నేడు వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సమావేశం

- మంత్రి విడదల రజని హాజరు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సమావేశం సోమవారం విశాఖలో నిర్వహించనున్నారు. సిరిపురం వీఎంఆర్‌డీఏ బాలల ఎరీనాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ముఖ్యఅతిథిగా హాజరవుతారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి నవీన్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ పాల్గొంటారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి వైద్య ఆరోగ్య శాఖాధికారులు, అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పలు విషయాలపై చర్చించనున్నారు.

వలస కూలీలపై వలంటీర్ అభిమానం



పింఛన్లు అందిస్తున్న వలంటీర్ నాయుడు

రావికమతం : మండంలోని కవగుంట గ్రామం నుంచి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గ్రామానికి వరి పంట పనులకు వలస వెళ్లిన పెన్షన్ లబ్ధిదారులకు ఆ గ్రామం వెళ్లి స్వయంగా పింఛన్లు అందించిన ఆ గ్రామ వలంటీర్ నాయుడును పలువురు అభినందిస్తున్నారు. కవగుంటకు చెందిన చంద్రాన పార్వతమ్మ, బర్నికాన రమణమ్మ, గంగరాజు, నమ్మి రాజు, దేముడమ్మ, పక్కుర్తి దేముడమ్మ, మామిడి వరహాలమ్మ, సీముసిరి సన్యాసమ్మ తదితరులు వరి నాట్లు నిమిత్తం అనపర్తి వలస వెళ్లారు. ముమ్మరంగా పనులుండటంతో వారు తిరిగి గ్రామానికి చేరుకోలేదు. దీంతో వలంటీర్ నాయుడు తన సొంత ఖర్చులతో శనివారం ఆ గ్రామం వెళ్లి అక్కడి మహిళలందరినీ కలిసి అక్కడే పెన్షన్ డబ్బులు అందించాడు. ఆ రాత్రికి అక్కడే ఉండి ఆదివారం కవగుంట తిరిగి వచ్చాడు. లబ్ధిదారులను తమ సొంతవారిగా భావించి వారెక్కడుంటే.. అక్కడివి వెళ్లి మరీ పెన్షన్ అందిస్తున్న వలంటీర్లపై స్థానికులు అభినందనలు కురిపిస్తున్నారు.

ఒత్తిడి నుంచి ఉపశమనం



విజేతకు బహుమతి ప్రదానం

అనకాపల్లి టౌన్: కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల పిక్నిక్ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా అదనపు జిల్లా జడ్జి (అనకాపల్లి) ఎం.ఫణికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఇలాంటి కలయికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. జూనియర్, సీనియర్ న్యాయవాదుల మధ్య స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. న్యాయమూర్తులు గంగరాజు, అమరరంగేశ్వరరావు, పరిపీజ్, విజయచందర్, నిరుపమ భంజ్‌దేవ్, ప్రదీప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రాజశేఖర్, కార్యదర్శి ఎస్.దివాకర్ పాల్గొన్నారు.



భారీ సంఖ్యలో సమావేశానికి హాజరైన కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

దుష్ట చతుష్టయాన్ని తిప్పికొట్టండి

- సంక్షేమంలో మనమే నంబర్ వన్
- ప్రజలను ఓటడిగే సత్తా వైఎస్సార్‌సీపీకే ఉంది
- పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

నక్కపల్లి/పాయకరావుపేట: చంద్రబాబునాయుడిని, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌ను, ఎల్లో మీడియాను నమ్మితే ఐదేళ్ల కష్టాలు ఖాయమని, వారిని తిప్పికొట్టాలని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పాయకరావుపేటలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్బారెడ్డి ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఓటమి భయంతో దుష్ట చతుష్టయం పన్నాగాలు పన్నుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను, వలంటీర్లు, ఆర్బీకేలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.

ఆత్మవిశ్వాసంతో ఓటు అడగండి

ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే సత్తా మనకే ఉందని, కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సుబ్బారెడ్డి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి భారీ మెజార్టీతో విజయం అందించాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమన్వయం చేసుకుని ఎమ్మెల్యే బాబూరావు నాయకత్వంలో అందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు.

సింహం సింగిల్‌గానే వస్తుంది..

ఆర్ అండ్ బీ శాఖ మంత్రి దాడి శెట్టి రాజా మాట్లాడుతూ.. సింహం సింగిల్‌గా వస్తుందన్నట్టు ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందన్నారు. ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మెడికల్ కళాశాల, తాండవ-ఏలేరు అనుసంధానం వంటి భారీ ప్రాజెక్టులను చేపట్టిన ఘనత జగన్‌దేనన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ పాయకరావుపేటలో తనను ప్రజలు మూడుసార్లు గెలిపించారని, వైఎస్సార్ కుటుంబం దయ వల్లే తనకు ఈ అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డిని గజమాలలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటీసీలు గోసల కాసులమ్మ, లంక సూరిబాబు, సిద్దాబత్తుల ఉమాదేవి, కాకర దేవి, ఎంపీపీలు ఇసరపు పార్వతి తాతారావు, ఏనుగుపల్లి రత్నం, కోన లోవలక్ష్మి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పార్టీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీనివాసరావు, పైలా రమేష్, పార్టీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి చంటి మంగతాయారు పాల్గొన్నారు.

ప్యాకేజీ కోసమే బాబుతో పవన్ భేటీ

ప్యాకేజీ పెంచమని కోరడం కోసమే దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని కలిశారని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఆదివారం పాయకరావుపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వీరిద్దరూ ఒకటేనన్న విషయం రాష్ట్రమంతా తెలుసన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలమైన శక్తిగా ఎదుగుతోందని, పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోవడం కష్టమని తెలుసుకున్న వీరిద్దరు ఏకం కావాలని నిర్ణయించుకున్నారన్నారు.

ప్రజల దృష్టికి ప్రగతి ఫలాలు

- విష ప్రచారం తిప్పికొట్టడానికే సమాంతర వ్యవస్థ
- రక్షణ మంత్రి దృష్టికి నేవీ సమస్య
- యలమంచిలి కార్యకర్తల సమావేశంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

యలమంచిలి: ప్రతిపక్షాలు ఎల్లో మీడియా సాయంతో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమాంతర వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి చెప్పా రు. ఆదివారం యలమంచిలి గుర్రప్ప కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లతో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేసిన మంచి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వలంటీర్లతో కలిసి పనిచేసి, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అచ్యుతాపురం, అనకాపల్లి మధ్య ప్రధాన రహదారి దెబ్బతినడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారని చెప్పగా.. సమస్యను కలెక్టరుతో మా ట్లాడి పరిష్కరిస్తానన్నారు. నేవల్ బేస్ ఏర్పాటుతో ఉపా ది కోల్పోయిన 8 గ్రామాల ప్రజల కోసం రక్షణమంత్రితో మాట్లాడాలని పార్టీ ఎంపీలకు ముఖ్య మంత్రి సూచించారని చెప్పారు. సీఎంతో కూడా మాట్లాడించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుబ్బారెడ్డి కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీలు బోదెపు గోవింద్, గొట్టిముక్కల శిరీష, కోన సంధ్యారాణి, మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాణి, ధూళి నాగరాజు, లాలం రాంబాబు, నర్మాల కుమార్, పెంటకోట స్వామి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్త, పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు యర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, పిన్నమరాజు కిశోర్‌రాజు, దేశంశెట్టి శంకరావు, ఆడారి అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.



వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న దోసూరు సర్పంచ్ నర్మాల రామకృష్ణ

దోసూరు సర్పంచ్ వైఎస్సార్‌సీపీలో చేరిక

అచ్యుతాపురం మండలం దోసూరు గ్రామానికి చెందిన టీడీపీ బలపరిచిన సర్పంచ్ నర్మాల రామకృష్ణ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.

రాజధాని ప్రస్తావన లేకుండా చర్చావేదికలెందుకు?

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



పాయకరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ

నక్కపల్లి/పాయకరావుపేట: రాజధాని ప్రస్తావన లేకుండా చర్చా వేదికలు నిర్వహించడం ఎందుకని ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రశ్నించారు. ఆదివారం ఆయన పాయకరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతూ కొంతమంది గెద్దలు ఉత్తరాంధ్ర చర్చావేదిక నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడిందని, అభివృద్ధి కోసం ప్రజలు ఏం కోరుకుంటున్నారన్న నినాదంతో చర్చ పెట్టారన్నారు. ఈ వేదికలో రాజధాని ప్రస్తావన తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పోగొట్టుకోవడం కోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించారన్నారు. ఉత్తరాంధ్రలో సింహభాగమైన విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటుకు వీరంతా అంగీకరిస్తున్నారా లేదా అనేది బహిరంగంగా ప్రకటించిన తర్వాత అభివృద్ధి గురించి మాట్లాడాలన్నారు. ఈ ఉత్తరాంధ్ర చర్చావేదిక నిర్వహించిన వారంతా ఒకే పార్టీకి కొమ్ముకాసే వారేనన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

మహారాణిపేట(విశాఖ దక్షిణ): జిల్లాలో ఆదివారం గ్రూప్–1 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 42 పరీక్ష కేంద్రాల్లో 11,559 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. మొత్తం 16,935 అభ్యర్థులకు 11,559 మంది హాజరయ్యారని.. 68.24 శాతం నమోదయిందన్నారు. ఏపీపీఎస్సీ గౌరవ సభ్యుడు సోనీవుడ్ కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్, పరీక్ష కేంద్రాలను సందర్శించారు. జిల్లా కోఆర్డినేటర్, డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి బి.వి.కె. కళాశాల సెంటర్‌ను, ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ కేజియా ప్రసూన, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్(విశాఖ), ఎస్. భాస్కరరెడ్డి(భీమిలి) అన్ని కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, వైద్య బృందాలను ఏర్పాటు చేశారు.



గజ గజ!

జి.మాడుగులలో పంట పొలంలో పేరుకుపోయిన మంచు

సాక్షి, విశాఖపట్నం: కొన్నాళ్లుగా శీతాకాల ఛాయలే అంతగా అనిపించలేదు. చలి తీవ్రత కనిపించలేదు. సాధారణ వాతావరణంతో ఆహ్లాదాన్ని పంచింది. కానీ ఒక్కసారిగా శీతలం విజృంభించింది. రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు జనాన్ని వణికిస్తున్నాయి. మైదానంకంటే ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాల్లో చలి గజగజలాడిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. తాజాగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు చింతపల్లి, హుకుంపేట, జి.మాడుగుల్లో 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ సీజనులో ఇదే అత్యల్పం కావడం విశేషం. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగులలో 10.8, చోడవరంలో 12.5, మునగపాకలో 13.9, కశింకోటలో 14.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. విశాఖ జిల్లాలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. భీమిలిలో, పెందుర్తిలో అత్యల్పంగా 11.8, భీమిలిలో 12.9, విశాఖ వాల్తేరులో 14.2 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. విశాఖ నగరంలో ఈ ఏడాది ఇదే అత్యల్ప ఉష్ణగ్రత కావడం గమనార్హం. మరో వారం రోజుల పాటు చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

ఉచిత బియ్యం మరింత వేగంగా

- జిల్లాలో జనవరి ఒకటో తేదీ నుంచే అమలు
- చౌక దుకాణాలు, సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితా
- మార్కెట్ ధరకే కందిపప్పు, పంచదార పంపిణీ
- జిల్లాలో 5.40 లక్షల మందికి లబ్ధి



ఉచితంగా బియ్యం పంపిణీ

సాక్షి, అనకాపల్లి : పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ.. వారికి అండగా ఏపీ ప్రభుత్వం నిలుస్తోంది. మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో దళిత, బీసీ, మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ.. సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చిన ఏపీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. జనవరి ఒకటో తేదీ నుంచి జిల్లాలో పేదలందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కిలో రూ.1కే అందిస్తున్న బియ్యాన్ని జనవరి నుంచి లబ్ధిదారులందరికీ ఉచితంగా అందజేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 5.40 లక్షల మంది లబ్ధిదారులకూ ఉచితంగా బియ్యం అందజేస్తోంది. ఉచిత బియ్యం పంపిణీ అంశంపై ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రేషన్ దుకాణాలు, ఎండీయూ వాహనాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

జాప్యం లేకుండా..

రైస్ మిల్లు నుంచి గొడౌన్‌లకు, గొడౌన్‌ల నుంచి చౌక దుకాణాలకు త్వరితగతిన నిత్యావసర సరుకులు చేరేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బియ్యం వచ్చేవరకు ఇతర సరుకుల రవాణా ఆపుతున్నారు. కానీ వాటిని ఆపొద్దని ఇప్పటికే అధికారులు ఆదేశించారు. అవసరమైన చోట అదనంగా వాహనాలను ఏర్పాటు చేసి నిత్యావసర సరుకులను త్వరితగతిన అందించాలని గొడౌన్ ఇన్‌చార్జిలను ఆదేశించారు. అంతేకాకుండా మండలపరిధిలోని ఎంఎల్ పాయింట్‌లో ఉన్న నిత్యావసర సరుకు(పంచదార, కందిపప్పు, మధ్యాహ్న భోజన బియ్యం, ఐసీడీఎస్)ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

సత్వర పంపిణీకి చర్యలు



జనవరి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో లబ్ధిదారులందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నాం. మిగతా నిత్యావసర సరకులు పంచదార, కందిపప్పులను మార్కెట్ ధరకే అందిస్తున్నాం. గొడౌన్‌లో సరుకుల నిల్వ లేనందునే పంపిణీ కార్యక్రమం ఒకటి రెండు రోజులు ఆలస్యమైంది. ఇప్పుడు గొడౌన్‌లకు సరిపడా బియ్యం వచ్చాయి. గొడౌన్‌లకు వచ్చే బియ్యంను ఎప్పటికప్పుడు త్వరితగతిన రేషన్ దుకాణాలకు పంపిస్తున్నాం. ఎండీ వాహనాల ఆపరేటర్లను కూడా ఇంటింటికీ వెళ్లి త్వరితగతిన బియ్యం అందించాలని ఆదేశించాం.

– కె.వి.ఎస్.ఎం. ప్రసాద్, డీసీఎస్ అధికారి

పూనకాలు మొదలయ్యాయి..

- ఘనంగా వాల్తేర్ వీరయ్య ప్రీ రిలీజ్ వేడుక
- వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు
- డ్యాన్సులతో అలరించిన నటులు

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజ్ రవితేజ అభిమానుల్లో పూనకాలు మొదలయ్యాయి. తమ అభిమాన నటులను నేరుగా చూసే సరికి వారిలో ఆనందాలకు హద్దుల్లేకుండా పోయాయి. వారి మాటలకు యువతలో ఉత్సాహం ఉప్పొంగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఆదివారం జరిగిన వాల్తేరు వీరయ్య చిత్రం ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజ్ రవితేజ, డైరెక్టర్ బాబీ, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, ఇతర నటీనటులు పాల్గొని ఈ సినిమా అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు. సంక్రాంతి అభిమానులకు పూనకాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సుమ యాంకరింగ్‌తో అలరించింది.

చిందేసిన ఊర్వశి, దేవీశ్రీ, శేఖర్ మాస్టర్

ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నటి ఊర్వశి రౌటేలా, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, డ్యాన్స్ మాస్టర్ శేఖర్, ఫైట్‌మాస్టర్లు రామలక్ష్మణ్‌లు డ్యాన్స్‌లు వేసి అభిమానులను అలరించారు. వేర్ ఈజ్ ద పార్టీ.. బాసు వేర్ ఈజ్ ద పార్టీ.. నా బోటే ఎక్కు... డీజే నొక్కు బొంబాటు పార్టీ పాటకు ఊర్వశి తనదైన స్టైల్‌లో స్టెప్పులు వేసి కుర్రకారును ఉర్రూతలూగించారు. మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ చిరంజీవి, రవితేజ సినిమాల్లో పాటలు పాడి.. డ్యాన్స్‌లు చేసి ప్రాంగణాన్ని హోరెత్తించారు. చివరగా డ్యాన్స్ మాస్టర్ శేఖర్, ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్‌లు పూనకాల లోడింగ్ పాటకు డ్యాన్స్ చేసి అభిమానులకు పూనకాలు రప్పించారు. అభిమాన హీరోలను చూసిన అభిమానులు ఆనందంతో గంతులు వేశారు. చిరంజీవికి ఈలలు, కేకలతో స్వాగతం చెప్పారు. వారి కేరింతలతో ఏయూ గ్రౌండ్ హోరెత్తింది.

నిరాశతో వెనుదిరిగిన అభిమానులు : మెగాస్టార్ చిరంజీవిని చూసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేల సంఖ్యలో అభిమానులు ఏయూ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అప్పటికే గ్యాలరీలు నిండిపోవడంతో పాసులు ఉన్నప్పటికీ అభిమానులను పోలీసులు లోపలకు అనుమతించలేదు. అభిమానులు నిరాశతో వెనుదిరిగారు.



అభిమానుల సందడి



దేవీశ్రీప్రసాద్ ఆటా పాటా..



క్లుప్తంగా

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మునగపాక: నాగులాపల్లికి చెందిన గోర దుర్గ (43) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. అచ్యుతాపురంలోని బ్రాండిక్స్‌లో నాగులాపల్లి దళితవాడకు చెందిన దుర్గ ఉద్యోగం చేస్తోంది. ఎప్పటిలాగే శనివారం ఎ షిఫ్టులో విధులు ముగించుకుని వస్తూ సమీపంలోని కర్రల డిపోలో పనిచేసేందుకు వెళ్లింది. అదేరోజు సాయంత్రం ఆటోలో ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. ఆటో దిగుతుండగా నోటి నుంచి నురగ రావడం గమనించిన స్థానికులు ఆమెను అనకాపల్లి వందపడకల ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఏఎస్‌ఐ మన్మధరావు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. దుర్గకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో కన్నబాబుకు పతకాల పంట


చిన కన్నబాబు (6515 నంబరు గల వ్యక్తి)

దేవరాపల్లి: మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి చిన కన్నబాబు 40వ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాల పంట పండించాడు. గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో తన సత్తా చాటి రెండు గోల్డ్, రెండు సిల్వర్ పతకాలను సొంతం చేసుకున్నాడు. 65 ఏళ్ల వయసు విభాగంలో హై జంప్‌లోను, 100 మీటర్ల రిలే లోను బంగారు పతకాలను కైవసం చేసుకున్నాడు. ఐదు కిలోమీటర్ల వాకింగ్, 100 మీటర్ల రన్నింగ్‌లోను సిల్వర్ మెడల్స్ పొందాడు. అతడిని గ్రామపెద్దలు ఆదివారం అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

కశింకోట: మండలం కేంద్రం కశింకోటలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ గాయపడ్డాడు. స్థానిక కూడలి వద్ద మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను వ్యాన్ ఢీకొంది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ కింద పడి గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు అనకాపల్లి ఆస్పత్రికి తరలించారు.

ప్రజలకు సురక్షిత నీరందించడమే లక్ష్యం

గరుగుబిల్లిలో రక్షితనీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

కె.కోటపాడు: మాడుగుల నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ఇంటింటి కుళాయితోపాటు అవసరమైన చోట రక్షిత పథకాల ఏర్పాటుకు రూ.156 కోట్లు మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని బంటువారి కళ్లాలు, గరుగుబిల్లి గ్రామాల్లో జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటి కుళాయిల ఏర్పాటుతోపాటు రక్షిత పథకం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య లేకుండా చూసేందుకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సురక్షిత నీటిని అందించడం ద్వారా వారికి మంచి ఆరోగ్యాన్ని కల్పించవచ్చున్నారు. కె.కోటపాడు మండలంలో జలజీవన్ మిషన్ నిధులతో చేస్తున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అల్లు సూర్యనారాయణ, ఏఈ అల్లు శ్వేత, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, కూండ్రపు అక్కునాయుడు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు పాల్గొన్నారు.


రక్షితనీటి పథకం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు సాధ్యమే..

- విశాఖ ఆర్గానిక్ మేళా కార్యదర్శి షణ్ముఖరావు
- మూడో రోజు భారీగా సందర్శకుల తాకిడి

ఎంవీపీకాలనీ: ప్రకృతి వ్యవసాయంతో లాభాలు సాధ్యమేనని విశాఖ ఆర్గానిక్ మేళా కార్యదర్శి వి.షణ్ముఖరావు అన్నారు. గో ఆధారిత వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ ఆర్గానిక్ మేళా–2023లో భాగంగా ఆదివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఆవు ఆధారంగా 30 ఎకరాల్లో వ్యవసాయం చేసేందుకు అవకాశం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం ప్రారంభించిన రెండేళ్లలోనే భూమి సారం పెరుగుతుందన్నారు. తద్వారా పంటల నాణ్యత, ఉత్పత్తి గణనీయంగా పెరుగుతాయన్నారు. దీర్ఘకాలంలో సేంద్రియ వ్యవసాయం లాభాలకు బాటలు వేస్తుందన్నారు. గో ఆధారంగా పాలేకర్ విధానంలో సేంద్రియ వ్యవసాయం ఏవిధంగా చేయాలో రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ పాలేకర్ విధానంలో వ్యవసాయం ఆరోగ్యకరం, రుచికరం, ఆదాయవంతంగా ఉంటుందన్నారు. ఐటీ ఉద్యోగం చేస్తూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న యువ రైతు రిషి, తూర్పుగోదావరికి చెందిన సత్యలక్ష్మీనరసింహా ప్రకృతి వ్యవసాయంలో మెలకువలను తెలియజేశారు. గ్రీన్ క్లైమేట్ టీమ్ కార్యదర్శి జేవీ రత్నం జీవవైవిధ్యం ఆధారంగా వ్యవసాయం ఎలా చేయాలి, తక్కువ పెట్టుబడితో ఎలా లాభాలు ఆర్జించాలని అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, సంఘం అధ్యక్షుడు పీఎల్ఎన్ రాజు, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ మేళాలో సేంద్రియ పంటలతో కూడిన 120 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా 3వ రోజు కూడా భారీగా సందర్శకులు తరలివచ్చి విక్రయాలు చేశారు.


సదస్సులో మాట్లాడుతున్న షణ్ముఖరావు

కోనసీమ.. వెల్‌విష్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరానికి చెందిన కోనసీమ వెల్‌విష్ సంస్థ ప్రదర్శించిన కొబ్బరి ఉత్పత్తులు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ప్లాంట్ ద్వారా తయారు చేసిన కొబ్బరి ఆయిల్, కొబ్బరి పౌడర్, కొబ్బరి మిల్క్‌లను ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు. దీంతో పాటు కొబ్బరి వాటర్ మార్కెటింగ్ కూడా ఈ సంస్థ చేపట్టింది.

హాట్ అండ్ కూల్ బ్యాగ్స్



గుంటూరుకు చెందిన సంస్థ విక్రయించిన హాట్ అండ్ కూల్ బ్యాగ్స్ మేళా సందర్శకులను ఆకట్టుకున్నాయి. సింథటిక్ క్లాత్‌తో ఈ బ్యాగ్‌ను తయారు చేశారు. బ్యాగులో వాటర్ నింపుకునేందుకు వీలుగా మూత నిర్మాణం చేశారు. దీంతో ఈ బ్యాగ్‌లో హాట్ వాటర్‌తో పాటు కూల్ వాటర్ నింపుకుని శరీర అలసట సమయంలో మర్దన చేసుకోవచ్చు. వాటర్ బ్యాగ్ నుంచి బయటకు కారకుండా సింథటిక్ క్లాత్‌ను వాడారు.

రుచికరంగా సత్త్వ మిల్లెట్ ఫుడ్



ప్రదర్శనలో సత్త్వ సంస్థ ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్ కోర్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాగులు, సజ్జలు, జొన్నలతో పాటు సేంద్రియ చిరుధాన్యాలతో కూడిన 35 రకాల వంటకాలను సందర్శకులకు అందించింది. రూ.100 నుంచి ఆయా ఉత్పత్తులతో భోజనం అందుబాటులో ఉండటంతో సందర్శకులు పెద్ద ఎత్తున విక్రయాలు చేసి ఆయా పదార్థాలను రుచిచూశారు. దీంతోపాటు అల్పాహార పదార్థాలను అందుబాటులో ఉంచింది. అనేక రకాల ఉత్పత్తులతో తయారు చేసిన చిరుతిండ్లను సైతం ఈ సంస్థ అందుబాటులో ఉంచడంతో కొనుగోళ్లు జోరుగా జరిగాయి. చిరుధ్యాన్యాలతో కూడిన ఆహార ఉత్పత్తులను నగర ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు త్వరలోనే ఆర్యోగ రథం అనే సంస్థను అందుబాటులోకి తేనున్నట్లు సత్త్వ నేచురల్స్ నిర్వాహకులు వెల్లడించారు.

భళా బాలకా..

- సైనిక విన్యాసాలను తలపించిన విద్యార్థుల ప్రదర్శనలు
- వైభవంగా గుడిలోవ విజ్ఞాన విహార్ వార్షికోత్సవం


మోటార్ బైక్‌పై విద్యార్థినుల విన్యాసం


సామూహికంగా పిరమిడ్ విన్యాసం చేస్తున్న విద్యార్థులు


మోటార్ బైక్‌తో హైజంప్ చేస్తున్న విద్యార్థి


మల్ల కంబపై నిప్పుకాగడాలతో మంటలను రేగిస్తున్న విద్యార్థులు

ఆనందపురం : మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యాలయం వార్షికోత్సం సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు సైనిక విన్యాసాలను తలపించాయి. ఆహుతులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి. కొన్ని సాహసోపేతమైన విన్యాసాలు ఔరా అనిపించాయి. మండుతున్న అగ్ని గోళం నుంచి మోటార్ బైక్‌తో దూకడం, ట్యూబ్ లైట్లను పగలు గొట్టుకొని మోటార్ బైక్‌తో దూకడం, హైజంప్ చేస్తూ ట్యూబులైట్లను పగలు గొట్టుకొని దూకడం వంటి విన్యాసాలు గగుర్పాటు కలిగించాయి. వారిలో గల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిశాయి. విద్యార్థి, విద్యార్థినులు మోటార్ సైకిల్‌పై ముగ్గురు నుంచి ఏడుగురు వరకు నిలబడి ఆసనాలు వేయడం, జాతీయ పతకాలు చేతబూని విన్యాసాలు చేయడం ఆశ్చర్యం కలిగించాయి. మల్లకంబపై ఒక పద్ధతిలో విద్యార్థులు కూర్చొని నిప్పుకాగడాలతో ఒకే సారి మంటలను రేపిన అంశం విద్యార్థుల సాహసానికి నిదర్శనంగా నిలిచింది. పేర్లార్ బార్‌పై విద్యార్థులు నిలబడి నిర్మించిన పిరమిడ్ గోపురం అంశం, 20 మంది విద్యార్థులు ఒకేసారి ఒకే స్పీడ్‌లో చేసిన వ్యాయామ విన్యాసాలు, వివిధ రకాల పద్మాకార విన్యాసాలు, గిరిజన నృత్యాలు, కోలాటం వంటి అంశాలను, సంగీతం, సాహిత్యం మేళ వింపుతో అభినయించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు, విజ్ఞాన్ విహార్ చైర్మన్ పి.రామకృష్ణమూర్తి, ఆర్‌ఎస్ఎస్ ప్రెసిడెంట్ పి.వి.నారాయణ, విజయనగరం డీఆర్‌వో ఎం.గణపతిరావు, విజ్ఞాన విహార కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరావు, నోవస్ కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ పార్టనర్ ధర్మేంద్ర వరద పాల్గొన్నారు.


నడుస్తున్న మోటారు బైక్ పై విద్యార్థిని ఆసనాలు


ట్యూబ్ లైట్లను పగులు గొట్టుకుంటూ మోటార్ బైక్‌తో దూకుతున్న విద్యార్థి


మండుతున్న అగ్నిగోళం నుంచి మోటార్ బైక్‌తో దూకుతున్న విద్యార్థి

భూ వివాదంతో వ్యక్తి ఆత్మహత్యా యత్నం


చికిత్స పొందుతున్న గోవింద్

కొయ్యూరు: ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూమిలో కంచె వేస్తుండగా మరొకరువచ్చి అభ్యంతరం తెలపడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావణాపల్లి పంచాయతీ తోటలూరుకు చెందిన గొంప గోవింద్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా భూమిని సాగుచేస్తున్నాడు. ఆదివారం పొలంలో కంచె ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్న సమయంలో డిగెట్ల రాము అనే వ్యక్తి అభ్యంతరం తెలిపాడు. ఈ భూమి తన పేరుమీద ఉందని చెప్పాడు. దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తీవ్ర మనస్తాపంతో ఇంటికి వెళ్లిన గోవింద్.. రాము కారణంగా తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని లేఖరాసి, పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని కృష్ణదేవిపేట ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. గోవింద్ ఆత్మహత్యకు ప్రయత్నించడానికి భూ వివాదం కారణమని ఎస్ఐ రాజారావు తెలిపారు. రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారని ఆయన చెప్పారు.

బాస్కెట్‌బాల్ ఫైనల్‌కు విశాఖ, కృష్ణా మహిళా జట్లు


రసవత్తరంగా సాగుతున్న బాస్కెట్‌బాల్ పోటీలు

అనకాపల్లి రూరల్: స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఆదివారం పలు జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు హోరా హోరీగా సాగాయి. పురుషుల విభాగంలో చిత్తూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. బాలికల విభాగంలో విశాఖపట్నం, కృష్ణా జిల్లాల జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. తొలుత ఈ పోటీలను కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ స్వామినాయుడు, అసిస్టెంట్ పీడీలు నాయుడు, పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

బైక్ మెకానిక్ షెడ్ దగ్ధం

చోడవరం రూరల్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ బైక్ మెకానిక్ షెడ్ దగ్ధమైంది. స్థానిక ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ వద్ద షెడ్ ఏర్పాటు చేసుకుని కొట్టాపు సత్తిబాబు అనే వ్యక్తి బైక్ మెకానిక్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చెక్కల బడ్డీలో షెడ్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా షెడ్‌లో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న ఎక్సైజ్ సిబ్బంది గమనించి కేకలు వేయడంతో పొరుగున ఉన్న ఆటో స్టాండ్‌లోని డ్రైవర్లు పరుగున వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాద సమాచారం అందుకున్న చోడవరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రామస్వామి తమ సిబ్బందితో ప్రమాద స్థలికి చేరుకున్నారు. అప్పటికే మంటలను అదుపు చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నలుగురు జూదరుల అరెస్టు


పేకాట నిందితులతో పోలీసులు

మాకవరపాలెం: పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు. మండలంలో గిడుతూరు గ్రామ శివారులో తోటల్లో పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు చెప్పారు. మామిడిపాలెం, గిడుతూరు, అప్పన్నదొరపాలెం గ్రామాలకు చెందిన వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి రూ.1.52లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పందెంరాయుళ్ల అరెస్టు

అనకాపల్లిటౌన్: కోడి పందాలు ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్ఐ నర్సింగరావు తెలిపారు. మండలంలోని గోపాలపురం శివారులో అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు కోడి పందాలు ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు చెప్పారు. ఆ ఇద్దరిని అరెస్టు చేసి, రెండు కోడి పుంజులు, రూ.320 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మానవతామూర్తి నరసింహారావు


శ్రీ ప్రకాష్ అధినేత దంపతులను సన్మానిస్తున్న ఆయన చిన్ననాటి స్నేహితులు

మిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో సన్మానం

గండేపల్లి: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత చిట్టూరి వెంకటకృష్ణ నరసింహారావు నిత్య కృషీవలుడు, మానవతామూర్తి అని వక్తలు కొనియాడారు. కాకినాడ జిల్లా గండేపల్లిలో కంటిపూడి నరేంద్ర బాబు కృషివనంలో ఆదివారం నరసింహారావు, రామ సీత దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాబార్డ్ చైర్మన్ పమిడి కోటయ్య (రిటైర్డ్), అతిథులుగా ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దాన పండిట్, అత్యుత్తమ వరి రైతు నెక్కంటి సుబ్బారావు, సీబీఆర్ అకాడమీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ చైర్మన్ చలసాని బాబూరాజేంద్రప్రసాద్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్(రిటైర్డ్) పాలాది మోహనయ్య, ఐఎస్ఏపీ పవర్ సీఈవో వ్యవస్థాపక డైరెక్టర్ మల్లెల వెంకటరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ మన్మోహన్‌సింగ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్కూల్ అంటే సమాజాన్ని నిర్మించే అద్భుత ప్రయోగశాల అనే నినాదంతో 1977లో శ్రీప్రకాష్ విద్యా సంస్థలను ప్రారంభించినట్టు తెలియజేశారు. వరంగల్ నుంచి ఇంజినీరింగ్ పట్టా తీసుకుని కాంట్రాక్టర్‌గా అనేక నిర్మాణాలు విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. 2014లో జాతీయ ఉత్తమ పాడి రైతు అవార్డు సాధించడమే కాకుండా పశువ్యర్థాల నుంచి రాష్ట్రంలోనే అతిపెద్ద బయోగ్యాస్ ప్లాంట్‌ను స్థాపించారన్నారు. తమ విద్యా సంస్థలకు కావలసిన గ్యాస్, విద్యుత్‌ను తయారు చేయడమే కాకుండా గ్యాస్ ద్వారా వాహనాలు నడిచే దిశగా ప్రయోగాలు చేస్తున్నట్టు వివరించారు. కేరళ ఆయుర్వేద చికిత్సను పాయకరావుపేటలో శ్రీ ప్రకాష్ ఆయుర్వేద చికిత్సాలయం పేరుతో ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో రోగులకు అనుకూలంగా మెరుగైన ప్రమాణాలతో వైద్య సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. తన స్నేహితుల జ్ఞాపకార్థంగా తాగునీటి సౌకర్యం లేని గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు దేవాలయాలు నిర్మించారని కొనియాడారు. 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన జీవన చిత్రం వేయి పున్నములు–కోటి దీపాలు పుస్తక ఆవిష్కరణ చేశారు. నరసింహారావు చిననాటి స్నేహితులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిమ్నాస్టిక్స్ పోటీలు



ఫ్లోర్‌ఎక్సర్‌సైజ్ అంశాల్లో పోటీపడుతున్న జిమ్నాస్టులు

విశాఖ స్పోర్ట్స్ : రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ శాప్ లీగ్ స్టేజ్ 2 పోటీలు డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగాయి. ఐదేళ్ల నుంచి పదిహేనేళ్ల బాలబాలికలకు ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, టేబుల్‌వాల్ట్, పారలల్‌బార్స్, బాలెన్సింగ్ భీమ్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. బాలుర ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో ప్రీస్కూల్ గ్రూప్‌లో చార్విక్, లిఖిత్, జమీల్ తొలి మూడు స్థానాల్లో నిలవగా.. లోయర్ ప్రైమరీ గ్రూప్‌లో మెహినీష్, ప్రసన్న తొలి రెండు స్థానాల్లో నిలిచారు. టేబుల్‌వాల్ట్ క్యాడెట్ గ్రూప్‌లో కృతిక్, లెహర్‌వలీ, మిని సబ్‌జూనియర్ గ్రూప్‌లో ముఫసిర్, విగ్నేష్ తొలి రెండు స్థానాల్లో నిలవగా, సబ్‌జూనియర్ గ్రూప్‌లో శివగణేష్, యశ్వంత్, రామసాయి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. బాలికల ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో ప్రీస్కూల్ గ్రూప్‌లో సఫూర, అభివిశ్య, రిస్తిక తొలి మూడు స్థానాల్లో నిలవగా లోయర్ ప్రైమరీ గ్రూప్‌లో పల్లవి, కీర్తి తొలి రెండు స్థానాల్లో నిలిచారు. బాలెన్సింగ్ భీమ్ క్యాడెట్ గ్రూప్‌లో నశ్వా, హారిక, మినిసబ్ జూనియర్ గ్రూప్‌లో లక్ష్మి, కౌశల్య తొలి రెండు స్థానాల్లో నిలిచారు. విశాఖ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను శాప్ ఎండీ కె.శారదాదేవి ప్రారంభించారు.

సాక్షి అనకాపల్లి

సోమవారం । 9 । జనవరి । 2023



రసవత్తరంగా బాస్కెట్‌బాల్

అనకాపల్లిలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఆదివారం పలు జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. 8లో



భళా బాలకా..

గుడిలోవ విజ్ఞాన విహార్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల ప్రదర్శనలు సైనిక విన్యాసాలను తలపించాయి. 8లో



ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

విశాఖ ఆర్గానిక్ మేళాకు విశేష స్పందన లభించింది. మూడో రోజు ఆదివారం భారీగా సందర్శకులు వచ్చారు. 120 స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించారు. 8లో

న్యూస్‌రీల్

సంక్రాంతి తరువాత గ్రామాల్లో ఫైబర్‌నెట్ కొత్త కనెక్షన్లు



మార్కెట్ యార్డులో ఫైబర్‌నెట్ సర్వర్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ గౌతమ్‌రెడ్డి

అనకాపల్లి టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులకు సంక్రాంతి తరువాత దశల వారీగా కొత్త కనెక్షన్లు అందించనున్నట్లు ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి చెప్పారు. ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డు ఆవరణలో గల ఫైబర్‌నెట్ సర్వర్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అతి తక్కువ ధరలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇంటర్‌నెట్ సౌకర్యంతోపాటు టీవీ ప్రసారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఫైబర్‌నెట్ కొత్త బాక్సులను వినియోగదారులకు ఉచితంగా అందజేస్తామన్నారు. జిల్లా ఫైబర్‌నెట్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌రెడ్డి, ఆపరేటర్లు శ్రీనివాస్, నూకేష్, రమేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

నేడు వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సమావేశం

- మంత్రి విడదల రజని హాజరు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సమావేశం సోమవారం విశాఖలో నిర్వహించనున్నారు. సిరిపురం వీఎంఆర్‌డీఏ బాలల ఎరీనాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ముఖ్యఅతిథిగా హాజరవుతారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి నవీన్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ పాల్గొంటారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి వైద్య ఆరోగ్య శాఖాధికారులు, అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పలు విషయాలపై చర్చించనున్నారు.

వలస కూలీలపై వలంటీర్ అభిమానం



పింఛన్లు అందిస్తున్న వలంటీర్ నాయుడు

రావికమతం : మండంలోని కవగుంట గ్రామం నుంచి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గ్రామానికి వరి పంట పనులకు వలస వెళ్లిన పెన్షన్ లబ్ధిదారులకు ఆ గ్రామం వెళ్లి స్వయంగా పింఛన్లు అందించిన ఆ గ్రామ వలంటీర్ నాయుడును పలువురు అభినందిస్తున్నారు. కవగుంటకు చెందిన చంద్రాన పార్వతమ్మ, బర్నికాన రమణమ్మ, గంగరాజు, నమ్మి రాజు, దేముడమ్మ, పక్కుర్తి దేముడమ్మ, మామిడి వరహాలమ్మ, సీమునిరి సన్యాసమ్మ తదితరులు వరి నాట్లు నిమిత్తం అనపర్తి వలస వెళ్లారు. ముమ్మరంగా పనులుండటంతో వారు తిరిగి గ్రామానికి చేరుకోలేదు. దీంతో వలంటీర్ నాయుడు తన సొంత ఖర్చులతో శనివారం ఆ గ్రామం వెళ్లి అక్కడి మహిళలందరినీ కలిసి అక్కడే పెన్షన్ డబ్బులు అందించాడు. ఆ రాత్రికి అక్కడే ఉండి ఆదివారం కవగుంట తిరిగి వచ్చాడు. లబ్ధిదారులను తమ సొంతవారిగా భావించి వారెక్కడుంటే.. అక్కడివి వెళ్లి మరీ పెన్షన్ అందిస్తున్న వలంటీర్లపై స్థానికులు అభినందనలు కురిపిస్తున్నారు.

ఒత్తిడి నుంచి ఉపశమనం



విజేతకు బహుమతి ప్రదానం

అనకాపల్లి టౌన్: కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల పిక్నిక్ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా అదనపు జిల్లా జడ్జి (అనకాపల్లి) ఎం.ఫణికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఇలాంటి కలయికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. జూనియర్, సీనియర్ న్యాయవాదుల మధ్య స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.



భారీ సంఖ్యలో సమావేశానికి హాజరైన కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

దుష్ట చతుష్టయాన్ని తిప్పికొట్టండి

- సంక్షేమంలో మనమే నంబర్ వన్
- ప్రజలను ఓటడిగే సత్తా వైఎస్సార్‌సీపీకే ఉంది
- పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

నక్కపల్లి/పాయకరావుపేట: చంద్రబాబునాయుడిని, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌ను, ఎల్లో మీడియాను నమ్మితే ఐదేళ్ల కష్టాలు ఖాయమని, వారిని తిప్పికొట్టాలని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పాయకరావుపేటలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్బారెడ్డి ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఓటమి భయంతో దుష్ట చతుష్టయం పన్నాగాలు పన్నుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను, వలంటీర్లు, ఆర్బీకేలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.

ఆత్మవిశ్వాసంతో ఓటు అడగండి

ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే సత్తా మనకే ఉందని, కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సుబ్బారెడ్డి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి భారీ మెజార్టీతో విజయం అందించాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమన్వయం చేసుకుని ఎమ్మెల్యే బాబూరావు నాయకత్వంలో అందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు.

సింహం సింగిల్‌గానే వస్తుంది..

ఆర్ అండ్ బీ శాఖ మంత్రి దాడి శెట్టి రాజా మాట్లాడుతూ.. సింహం సింగిల్‌గా వస్తుందన్నట్టు ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందన్నారు. ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మెడికల్ కళాశాల, తాండవ-ఏలేరు అనుసంధానం వంటి భారీ ప్రాజెక్టులను చేపట్టిన ఘనత జగన్‌దేనన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ పాయకరావుపేటలో తనను ప్రజలు మూడుసార్లు గెలిపించారని, వైఎస్సార్ కుటుంబం దయ వల్లే తనకు ఈ అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డిని గజమాలలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటీసీలు గోసల కాసులమ్మ, లంక సూరిబాబు, సిద్దాబత్తుల ఉమాదేవి, కాకర దేవి, ఎంపీపీలు ఇసరపు పార్వతి తాతారావు, ఏనుగుపల్లి రత్నం, కోన లోవలక్ష్మి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పార్టీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీనివాసరావు, పైలా రమేష్, పార్టీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి చంటి మంగతాయారు పాల్గొన్నారు.

ప్యాకేజీ కోసమే బాబుతో పవన్ భేటీ

ప్యాకేజీ పెంచమని కోరడం కోసమే దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని కలిశారని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఆదివారం పాయకరావుపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వీరిద్దరూ ఒకటేనన్న విషయం రాష్ట్రమంతా తెలుసన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలమైన శక్తిగా ఎదుగుతోందని, పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోవడం కష్టమని తెలుసుకున్న వీరిద్దరు ఏకం కావాలని నిర్ణయించుకున్నారన్నారు.

ప్రజల దృష్టికి ప్రగతి ఫలాలు

- విష ప్రచారం తిప్పికొట్టడానికే సమాంతర వ్యవస్థ
- రక్షణ మంత్రి దృష్టికి నేవీ సమస్య
- యలమంచిలి కార్యకర్తల సమావేశంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

యలమంచిలి: ప్రతిపక్షాలు ఎల్లో మీడియా సాయంతో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమాంతర వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి చెప్పా రు. ఆదివారం యలమంచిలి గుర్రప్ప కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లతో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేసిన మంచి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు వలంటీర్లతో కలిసి పనిచేసి, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అచ్యుతాపురం, అనకాపల్లి మధ్య ప్రధాన రహదారి దెబ్బతినడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారని చెప్పగా.. సమస్యను కలెక్టరుతో మా ట్లాడి పరిష్కరిస్తానన్నారు. నేవల్ బేస్ ఏర్పాటుతో ఉపా ది కోల్పోయిన 8 గ్రామాల ప్రజల కోసం రక్షణమంత్రితో మాట్లాడాలని పార్టీ ఎంపీలకు ముఖ్య మంత్రి సూచించారని చెప్పారు. సీఎంతో కూడా మాట్లాడించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుబ్బారెడ్డి కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీలు బోదెపు గోవింద్, గొట్టిముక్కల శిరీష, కోన సంధ్యారాణి, మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాణి, ధూళి నాగరాజు, లాలం రాంబాబు, నర్మాల కుమార్, పెంటకోట స్వామి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్త, పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు యర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, పిన్నమరాజు కిశోర్‌రాజు, దేశంశెట్టి శంకరావు, ఆడారి అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.



వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న దోసూరు సర్పంచ్ నర్మాల రామకృష్ణ

దోసూరు సర్పంచ్ వైఎస్సార్‌సీపీలో చేరిక

అచ్యుతాపురం మండలం దోసూరు గ్రామానికి చెందిన టీడీపీ బలపరిచిన సర్పంచ్ నర్మాల రామకృష్ణ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.

రాజధాని ప్రస్తావన లేకుండా చర్చావేదికలెందుకు?

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



పాయకరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ

నక్కపల్లి/పాయకరావుపేట: రాజధాని ప్రస్తావన లేకుండా చర్చా వేదికలు నిర్వహించడం ఎందుకని ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రశ్నించారు. ఆదివారం ఆయన పాయకరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతూ కొంతమంది గెద్దలు ఉత్తరాంధ్ర చర్చావేదిక నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడిందని, అభివృద్ధి కోసం ప్రజలు ఏం కోరుకుంటున్నారన్న నినాదంతో చర్చ పెట్టారన్నారు. ఈ వేదికలో రాజధాని ప్రస్తావన తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పోగొట్టుకోవడం కోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించారన్నారు. ఉత్తరాంధ్రలో సింహభాగమైన విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటుకు వీరంతా అంగీకరిస్తున్నారా లేదా అనేది బహిరంగంగా ప్రకటించిన తర్వాత అభివృద్ధి గురించి మాట్లాడాలన్నారు. ఈ ఉత్తరాంధ్ర చర్చావేదిక నిర్వహించిన వారంతా ఒకే పార్టీకి కొమ్ముకాసే వారేనన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

మహారాణిపేట(విశాఖ దక్షిణ): జిల్లాలో ఆదివారం గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 42 పరీక్ష కేంద్రాల్లో 11,559 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. మొత్తం 16,935 అభ్యర్థులకు 11,559 మంది హాజరయ్యారని.. 68.24 శాతం నమోదయిందన్నారు. ఏపీపీఎస్సీ గౌరవ సభ్యుడు సోనీవుడ్ కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్, పరీక్ష కేంద్రాలను సందర్శించారు. జిల్లా కోఆర్డినేటర్, డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి బి.వి.కె. కళాశాల సెంటర్‌ను, ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ కేజియా ప్రసూన, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్(విశాఖ), ఎస్. భాస్కరరెడ్డి(భీమిలి) అన్ని కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, వైద్య బృందాలను ఏర్పాటు చేశారు.



జి.మాడుగులలో పంట పొలంలో పేరుకుపోయిన మంచు

- చలితో వణుకుతున్న ఉమ్మడి విశాఖ జిల్లా

సాక్షి, విశాఖపట్నం: కొన్నాళ్లుగా శీతాకాల ఛాయలే అంతగా అనిపించలేదు. చలి తీవ్రత కనిపించలేదు. సాధారణ వాతావరణంతో ఆహ్లాదాన్ని పంచింది. కానీ ఒక్కసారిగా శీతలం విజృంభించింది. రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు జనాన్ని వణికిస్తున్నాయి. మైదానంకంటే ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాల్లో చలి గజగజలాడిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. తాజాగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు చింతపల్లి, హుకుంపేట, జి.మాడుగులల్లో 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ సీజనులో ఇదే అత్యల్పం కావడం విశేషం. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగులలో 10.8, చోడవరంలో 12.5, మునగపాకలో 13.9, కశింకోటలో 14.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. విశాఖ జిల్లాలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. భీమిలిలో, పెందుర్తిలో అత్యల్పంగా 11.8, భీమిలిలో 12.9, విశాఖ వాల్తేరులో 14.2 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. విశాఖ నగరంలో ఈ ఏడాది ఇదే అత్యల్ప ఉష్ణగ్రత కావడం గమనార్హం. మరో వారం రోజుల పాటు చలి తీవ్రత కొనసాగుతుందని

ఉచిత బియ్యం మరింత వేగంగా

- జిల్లాలో జనవరి ఒకటో తేదీ నుంచే అమలు
- చౌక దుకాణాలు, సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితా
- మార్కెట్ ధరకే కందిపప్పు, పంచదార పంపిణీ
- జిల్లాలో 5.40 లక్షల మందికి లబ్ధి



ఉచితంగా బియ్యం పంపిణీ

సాక్షి, అనకాపల్లి : పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ.. వారికి అండగా ఏపీ ప్రభుత్వం నిలుస్తోంది. మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో దళిత, బీసీ, మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ.. సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చిన ఏపీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. జనవరి ఒకటో తేదీ నుంచి జిల్లాలో పేదలందరికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కిలో రూ.1కే అందిస్తున్న బియ్యాన్ని జనవరి నుంచి లబ్ధిదారులందరికీ ఉచితంగా అందజేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 5.40 లక్షల మంది లబ్ధిదారులకూ ఉచితంగా బియ్యం అందజేస్తోంది. ఉచిత బియ్యం పంపిణీ అంశంపై ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రేషన్ దుకాణాలు, ఎండీయూ వాహనాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

జాప్యం లేకుండా..

రైస్ మిల్లు నుంచి గొడౌన్‌లకు, గొడౌన్‌ల నుంచి చౌక దుకాణాలకు త్వరితగతిన నిత్యావసర సరుకులు చేరేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బియ్యం వచ్చేవరకు ఇతర సరుకుల రవాణా ఆపుతున్నారు. కానీ వాటిని ఆపొద్దని ఇప్పటికే అధికారులు ఆదేశించారు. అవసరమైన చోట అదనంగా వాహనాలను ఏర్పాటు చేసి నిత్యావసర సరుకులను త్వరితగతిన అందించాలని గొడౌన్ ఇన్‌చార్జిలను ఆదేశించారు. అంతేకాకుండా మండలపరిధిలోని ఎంఎల్ పాయింట్‌లో ఉన్న నిత్యావసర సరుకు(పంచదార, కందిపప్పు, మధ్యాహ్న భోజన బియ్యం, ఐసీడీఎస్)ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

సత్వర పంపిణీకి చర్యలు



జనవరి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో లబ్ధిదారులందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నాం. మిగతా నిత్యావసర సరకులు పంచదార, కంది పప్పులను మార్కెట్ ధరకే అందిస్తున్నాం. గొడౌన్‌లో సరుకుల నిల్వ లేనందునే పంపిణీ కార్యక్రమం ఒకటి రెండు రోజులు ఆలస్యమైంది. ఇప్పుడు గొడౌన్‌లకు సరిపడా బియ్యం వచ్చాయి. గొడౌన్‌లకు వచ్చే బియ్యంను ఎప్పటికప్పుడు త్వరితగతిన రేషన్ దుకాణాలకు పంపిస్తున్నాం. ఎండీ వాహనాల ఆపరేటర్లను కూడా ఇంటింటికీ వెళ్లి త్వరితగతిన బియ్యం అందించాలని ఆదేశించాం.

– కె.వి.ఎస్.ఎం. ప్రసాద్, డీసీఎస్ అధికారి

పూనకాలు మొదలయ్యాయి..

- ఘనంగా వాల్తేర్ వీరయ్య ప్రీ రిలీజ్ వేడుక
- వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు
- డ్యాన్సులతో అలరించిన నటులు

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజ్ రవితేజ అభిమానుల్లో పూనకాలు మొదలయ్యాయి. తమ అభిమాన నటులను నేరుగా చూసే సరికి వారిలో ఆనందాలకు హద్దుల్లేకుండా పోయాయి. వారి మాటలకు యువతలో ఉత్సాహం ఉప్పొంగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఆదివారం జరిగిన వాల్తేరు వీరయ్య చిత్రం ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజ్ రవితేజ, డైరెక్టర్ బాబీ, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, ఇతర నటీనటులు పాల్గొని ఈ సినిమా అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు. సంక్రాంతి అభిమానులకు పూనకాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సుమ యాంకరింగ్‌తో అలరించింది.

చిందేసిన ఊర్వశి, దేవీశ్రీ, శేఖర్ మాస్టర్

ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నటి ఊర్వశి రౌటేలా, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, డ్యాన్స్ మాస్టర్ శేఖర్, ఫైట్‌మాస్టర్లు రామలక్ష్మణ్‌లు డ్యాన్స్‌లు వేసి అభిమానులను అలరించారు. వేర్ ఈజ్ ద పార్టీ.. బాసు వేర్ ఈజ్ ద పార్టీ.. నా బోటే ఎక్కు.. డీజే నొక్కు బొంబాటు పార్టీ పాటకు ఊర్వశి తనదైన స్టైల్‌లో స్టెప్పులు వేసి కుర్రకారును ఉర్రూతలూగించారు. మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ చిరంజీవి, రవితేజ సినిమాల్లో పాటలు పాడి.. డ్యాన్స్‌లు చేసి ప్రాంగణాన్ని హోరెత్తించారు. చివరగా డ్యాన్స్ మాస్టర్ శేఖర్, ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్‌లు పూనకాల లోడింగ్ పాటకు డ్యాన్స్ చేసి అభిమానులకు పూనకాలు రప్పించారు. అభిమాన హీరోలను చూసిన అభిమానులు ఆనందంతో గంతులు వేశారు. చిరంజీవికి ఈలలు, కేకలతో స్వాగతం చెప్పారు. వారి కేరింతలతో ఏయూ గ్రౌండ్ హోరెత్తింది.



అభిమానుల సందడి



దేవీశ్రీప్రసాద్ ఆటా పాటా..

నిరాశతో వెనుదిరిగిన అభిమానులు : మెగాస్టార్ చిరంజీవిని చూసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేల సంఖ్యలో అభిమానులు ఏయూ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అప్పటికే గ్యాలరీలు నిండిపోవడంతో పాసులు ఉన్నప్పటికీ అభిమానులను పోలీసులు లోపలకు అనుమతించలేదు. అభిమానులు నిరాశతో వెనుదిరిగారు.

